1 YEAR HAPPY WORK ANNIVERSARY...
షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 14 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 14 january 2025 PAGES : 8 PRICE : 5/-



# పాపం.. ప్రాణం కోసం!

- అరుదైన వ్యాధితో పోరాడుతున్న మూడు నెలల చిన్నారి
- వైద్యం ఖరీదు రూ.16 కోట్లు
- పేదరికంతో అంత డబ్బు పెట్టలేకపోతున్న చిన్నారి కుటుంబీకులు
- ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు
- మొదటి బిడ్డను 52 రోజులకే కోల్పోయిన వైనం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి చిన్నారి వ్యవహారం
- పోలీస్ బాస్ కరుణిస్తే పాప బ్రతికినట్లే





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 13)

అవును షేక్ షేక్షావలి, షబానాల అల్లారు ముద్దుల కుమార్తె అస్మా హుమైరా. షేక్షావలి ప్రకాశం జిల్లా దర్శి పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తు ప్రస్తుతం ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. షబానా గృహిణి. వారికి మూడు నెలల 12 రోజుల చిన్నారి అస్మా హుమైరా ఉంది. అస్మా హుమైరా రోజు, రోజుకు ఆరోగ్యం క్షీణించిపోవడం, కండరాలు బలహీనపడడంతో ఆ చిన్నారిని బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్లో చేర్పించారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన పిమ్మట ఆ చిన్నారి ఎస్ఎంఏ టైప్ 1 వ్యాధితో పోరాడుతుందని గుర్తించారు. ఆ చిన్నారికి ఆరు నెలల వయస్సు వచ్చేలోపు రూ.16 కోట్లు ఖరీదైన ఇంజెక్షన్ వేయిస్తే బతుకుతుందని వైద్యులు తెలిపారు. అయితే ఆ పాప తల్లిదండ్రులకు అంత ఆర్థిక స్థోమత లేదు. దీంతో దాతల కోసం చేతులు జోడించి తన చిన్నారి కూతురును బతికించాలని, అందుకోసం సహాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు.

### సహజంగా వ్యాధులంటే

మానవ శరీరంలో కిడ్నీ, లివర్ ఉండే తదితర భాగాలకు వైద్యం చేసే సమయంలో లివర్ మార్చాల్సి వస్తే రూ.25 నుంచి రూ.30 లక్షలు మేరకు ఖర్చు అవుతుంది. ఇప్పటి వరకు దానినే ఖరీదైన వైద్యంగా పరిగణిస్తాం. కాని దానికి భిన్నంగా ఎస్ఎంఏ టైప్ 1 అనే వ్యాధి అరుదైనది. ఈ వ్యాధి సోకిన వారికి ఇంజెక్షన్ చేయాలంటే రూ.16 కోట్లు ఖర్చు అవుతుంది. అంత స్థోమత దాదాపుగా నూటికి ఎనభై మందిలో ఉండదు. అటువంటి అరుదైన వ్యాధి కానిస్టేబుల్‌గా బతుకు బండిని లాగిస్తున్న షేక్షావలి ఇంట్లో రావడంతో వారు కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. తన కుమార్తెను కాపాడడండి అంటూ చేతులు జోడించి దాతలను అభ్యర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి బతకాలంటే దాతలైన సహకరించాలి, ప్రభుత్వమైనా ముందుకొచ్చి చికిత్సలు చేయించాలి. ఆ రెండు జరగకుంటే ఆ కుటుంబంలో విషాద ఛాయలు తప్పవు.

### నా బిడ్డను బతికించండి

నా పేరు షేక్ షబానా, నా ప్రియమైన కుమార్తె షేక్ అస్మా హుమైరా ఎస్ఎంఏ టైప్ 1 అనే అరుదైన ప్రాణాంతక వ్యాధితో పోరాడుతుండటం చూస్తుండగా నేను నా జీవితంలో అత్యంత హృదయ విదారకమైన, వినాశకరమైన సమయాన్ని గడుపుతున్నాను. ఆమె ప్రస్తుతం బెంగళూరులోని బెంగళూరు బాప్టిస్ట్ హాస్పిటల్లో చికిత్స పొందుతోంది. నా చిన్నారి నా ప్రపంచం. ఆ చిన్నారి మా కుటుంబానికి వెలుగు, మా ఇంటిని నవ్వు, ప్రేమతో నింపే ఆనందం. తన అమాయక చిరునవ్వు మాకు చాలా - మిగతా 2లో




పాఠకులకు
ప్రకటనకర్తలకు
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా
నేడు కార్యాలయానికి సెలవు
కావున రేపు (బుధవారం)
సంచిక వెలువడదు
పునర్దర్శనం గురువారం

# నారావారిపల్లె నుంచే అభివృద్ధి పనులకు శ్రీకారం

- పండుగ పూటా ప్రజాసేవలోనే
- సంక్రాంతి వేడుకలకు కుటుంబ సమేతంగా సొంతూరుకి సీఎం
- సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- మహిళల స్వయం ఉపాధికి ఈ-ఆటోలు అందజేత
- సొంతూరు నారావారిపల్లె నుంచే పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- సూక్ష్మ సాగునీటి పథకంలో భాగంగా రైతులకు డ్రిప్‌లు, స్ప్రింకర్లు పంపిణీ



కుప్పం

సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా స్వగ్రామం నారావారిపల్లె వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడా తీరిక లేకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. సాధారణ రోజుల్లో పాలన వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే సీఎం చంద్రబాబు పండుగ పూట కూడా ఏమాత్రం విశ్రాంతి లేకుండా గడిపారు. ఉదయం స్థానిక నేతలతో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం సొంతగ్రామం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ గ్రామాలకు అవసరమైన రోడ్లు, విద్యుత్ కేంద్రాలు, పాఠశాల భవనాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు చౌకైన, నాణ్యమైన నిత్యావసర సరుకులు అందజేసేందుకు ఈజీ మార్ట్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. - మిగతా 3లో



గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో
# 60 శాతం మంది పాకిస్తానీయులే

- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది
- హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుంది
- పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారు
- ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారు

# పాపం ప్రాణం కోసం

-మొదటిపేజీ తరువాయి

ఆనందాన్ని ఇస్తుంది, కానీ ఆ చిన్నారి ఈ క్రూరమైన, అరుదైన వ్యాధితో బాధపడుతోందని తెలుసుకున్నప్పుడు మా ప్రపంచం కుప్పకూలిపోయింది. మా మొదటి బిడ్డ జన్మించినప్పుడు మేము సకాలంలో అంతర్లీన పరిస్థితిని నిర్ధారించలేకపోయాము. మేము విషాదకరంగా మా 52 రోజుల మగ బిడ్డను కోల్పోయాం. ఇటీవల, మా రెండవ బిడ్డకు ఎస్ఎంఏ టైప్ 1 ఉన్నట్లు నిర్ధారణ అయింది. మా బిడ్డను కాపాడుకోవడానికి మేము చేయగలిగినదంతా చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాము. కొన్ని శుభవార్తలు వస్తాయని ఆశతో మేము మా చిన్నారిని ఆసుపత్రికి తీసుకెళ్లాము. వైద్యులు మాకు ఆశను ఇచ్చారు. కానీ చికిత్స అత్యవసరం, చాలా ఖరీదైనది. ఈ చికిత్సకు రూ.16 కోట్లు ఖర్చవుతుంది. ఇది మేము భరించగలిగే దాని కంటే చాలా ఎక్కువ. మధ్యతరగతి కుటుంబంగా, మేము మా వనరులన్నింటినీ వినియోగించాము. అయినప్పటికీ మా చిన్నారి జీవితం కోసం ఈ పోరాటం కొనసాగుతోంది. నా ఆడపిల్లను కోల్పోయే ఆలోచనను నేను భరించలేకపోతున్నాను. మా చిన్నారి ఇప్పుడే తన జీవితాన్ని ప్రారంభిస్తోంది. అయినప్పటికీ మా చిన్నారి ఇప్పటికే చాలా తీవ్రమైన వ్యాధితో పోరాడుతోంది. నా చిన్నారి కుమార్తె చిరునవ్వును మళ్ళీ చూడాలని, మా కుమార్తెకు నిజంగా సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి అవకాశం ఇవ్వాలని నేను కలలు కంటున్నాను. ఈ అవసరమైన సమయంలో నేను వినయంగా, తీవ్రంగా మీ మద్దతును అభ్యర్థిస్తున్నాను. ప్రతి సహకారం, ఎంత చిన్నదైనా, ఆమె ప్రాణాలను కాపాడటానికి మమ్మల్ని దగ్గర చేస్తుంది. దయ చేసి ఈ నిధుల సేకరణను విరాళంగా ఇవ్వడం ద్వారా, మీ కుటుంబం, స్నేహితులతో పంచుకోవడం ద్వారా మాకు సహాయం చేయండి. మీ దయ, ధాతృత్వం, ప్రార్ధనలు మాకు ప్రపంచాన్ని సూచిస్తాయి. మా విలువైన కుమార్తె జీవితం కోసం పోరాడటానికి ఇప్పటికే సహాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు.

**దాతలు సహకరించాలి**

మా బిడ్డను కాపాడేందుకు దాతలు సహకరించాలి. అలాగే మా మనోవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. అప్పుడు నా బిడ్డ బతుకుతుందన్న ఆశ ఉంటుంది. దీనికి తోడు రాష్ట్ర పోలీస్ బాస్ స్పందించి రాష్ట్రంలోని పోలీసులు అందరి చేత ఒక రోజు వేతనాన్ని ఇప్పించగలిగినా తన బిడ్డ చిరునవ్వులు తమకు దక్కుతాయని, బుడిబుడి నడకలతో నా ఇంట మాకు సంతోషాలు నింపుతుందని ఆశ పడుతున్నాను. మరి ఇలా జరిగేందుకు అధికారం ఉన్న వారు, దాతలు సహాయం చేయండి. ఏ సహాయం చేయలేని వారు కనీసం నా బిడ్డ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి, రాష్ట్ర పోలీస్ బాస్ దృష్టికి తీసుకెళ్లి నా బిడ్డను బతికించాలని ప్రాధేయపడుతున్నానని ఆ తల్లి కంటనీరు పెట్టుకుంటు విలపించింది.

**జైపూర్‌లోనూ ఇలాంటి ఘటనతో పోరాడి గెలిచిన చిన్నారి**

రాజస్థాన్‌లోని ధోల్‌పూర్ జిల్లాలోని మానియా ప్రాంతంలో ఎస్ఐగా పని చేస్తున్న క్షమా, నరేష్ తమ బిడ్డకు పోరాడే అవకాశం ఇవ్వాలని నిశ్చయించుకున్నారు. వారి 20 నెలల కుమారుడు హృద్యాంష్ జీవితాన్ని కాపాడాలని ఎస్ఐ ఆ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను అభ్యర్థించారు. దీంతో అక్కడి పోలీసులు క్రౌడ్ ఫండింగ్ కోసం చొరవ తీసుకున్నారు. ఆ చిన్నారికి అరుదైన స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) చికిత్స కోసం ఇంజక్షన్ సుమారు రూ.17 కోట్లు అవసరం ఉంది. దానికి ఆ రాష్ట్ర పోలీసులు సహకరించి ఆ చిన్నారికి ఇంజక్షన్ వేయించి రక్షించారు.

**సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి లోకేష్‌లు స్పందించాలి**

ఓ ముక్కు పచ్చలారని మూడు నెలల 12 రోజుల చిన్నారి కి రాకూడని కష్టం వచ్చింది. తను బ్రతకాలంటే ఎంతో ఖరీదైన ఇంజక్షన్ వేయాల్సిన పరిస్థితి ఉంది. అయితే ఇది అనుకున్నంత సులువు కాదు. వారి కుటుంబ పరిస్థితి కూడా అందుకు సరితూగదు. ఆ ఇంజక్షన్ ఖరీదు సుమారు రూ.16 కోట్లు. ఇది కేవలం ప్రభుత్వ పెద్దలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారిస్తే ఆ చిన్నారి తిరిగి ఈ లోకాన్ని చూడగలదన్న ఆకాంక్ష వారి తల్లితండ్రుల్లో ఉంది. అదే విధంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాన్సర్ వ్యాధితో బాధపడే వేలాది మంది బ్రతుకులను రక్షించారు. బసవతాకరం క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి ఎంతో ఖరీదైన వైద్యాన్ని అవసరమైన నిరుపేదలకు ఉచితంగా అందించే మనస్తత్వం కల్గిన బాలకృష్ణ కూడా ఆ చిన్నారిని బ్రతికించేందుకు సహకరించాలని చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మరి ఈ చిన్నారి విషయం ఇప్పటికైనా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆ చిన్నారి జీవితాన్ని కాపాడి ఆ కుటుంబంలో వెలుగులు నింపాలని వారి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# నారావారిపల్లె నుంచే అభివృద్ధి పనులకు శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఈజీ మార్ట్ ద్వారా పలువురు మహిళలు అవగాహన కలిగేలా ఆన్లైన్‌లో నిత్యవసర సరుకులు కొనుగోలు చేశారు. మొత్తం ఎన్ని మార్టులు ఉన్నాయని మార్ట్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించగా.. ప్రస్తుతానికి కుప్పంలో ఈజీ మార్ట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, త్వరలో తిరుపతి జిల్లా అంతటా మార్టుల ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 15 మంది మహిళలకు స్వయంఉపాధి నిమిత్తం సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ-ఆటోల ద్వారా నెలకు ఆయిల్ రూపంలో రూ.12 వేల వరకూ ఆదా అవుతుందని సీఎంకు అధికారులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో 100 శాతం శారీరక, మానసిక, ప్రవర్తనా సంసిద్ధత తీసుకొచ్చేందుకు కేర్ అండ్ గ్రో సంస్థతోనూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్వాడీ కేంద్రాల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కుప్పంలో ప్రారంభించగా తల్లులు, అంగన్వాడీ టీచర్లు సంతృప్తిగా ఉన్నారని, చిన్నారులు కూడా యాక్టివ్‌గా వున్నారని సీఎం అన్నారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

సొంతూరు నారావారిపల్లె నుంచే పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రగిరి మండలంలోని రంగంపేటలో రూ.1.10 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, రూ.3.2కోట్లతో కందులవారిపల్లి, చిన్నరామాపురం, ఎ.రంగంపేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నారావారిపల్లెలో రూ. 4.27 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సోలార్ రూఫ్‌టాప్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా.., పాలసీపై పూర్తి అవగాహనతో ఉన్నారా అని అధికారులను ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఇతరులకు కూడా 2 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ. 60 వేలు రాయితీ అందుతుందని, వెచ్చించిన మిగతా మొత్తాన్ని గ్రిడ్‌కు విద్యుత్ అందించడం ద్వారా ఐదారేళ్లలో తీర్చుకోవచ్చన్నారు. ఇచ్చిన పాలసీ అందరూ అర్థం చేసుకోవాలన్నారు.




**రైతులకు స్ప్రింకర్లు, డ్రిప్ పంపిణీ**

సూక్ష్మ సాగునీటి పథకంలో భాగంగా రైతులకు డ్రిప్‌లు, స్ప్రింకర్లు పంపిణీని చేపట్టారు. తిరుపతి జిల్లాలోని రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన సామాగ్రి లారీలను జెండా ఊపి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

**ఆ కలెక్టర్‌పై సీఎం చంద్రబాబు ఫైర్**

చిత్తూరు: నారావారిపల్లిలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. సోలార్ పాలసీపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రో యాక్టివ్‌గా ఉండాలని కలెక్టర్‌కు చంద్రబాబు చురకలు అంటించారు. సోలార్ పాలసీ మీద సంబంధిత విభాగం వారికి కూడా అవగాహన లేకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నారావారిపల్లి సమీపంలోని 2వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు అన్నారు. 2కేవీ వరకు ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. సోలార్‌తో వినియోగదారులకు ఎదురు డబ్బు వస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఈ ఏడాది కూడా తన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో సంక్రాంతి పండుగ చేసుకుంటున్నారు. ఆదివారం రాత్రికే ఇక్కడకు చేరుకున్నారు. తిరుపతిలో ఆదవారం పలు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ వెంకటేశ్వర్, డీఐజీ శేముషీ బాజ్‌పాయ్, ఇన్‌చార్జి ఎస్పీ మణికంఠ తదితరులు సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి 15వ తేదీ వరకూ అక్కడే ఉంటారు. సోమవారం నారావారిపల్లె అభివృద్ధికి సంబంధించిన పలు పనులకు శంకుస్థాపన చేస్తారు. మంగళవారం కూడా అక్కడే ఉండి బుధవారం మధ్యాహ్నం అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు.

# కొలికపూడి సంగతేంటీ

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రాంతీయపార్టీ కావడంతో అధినేత ఆగ్రహానికి గురి కాకూడదని ఎవరైనా భావిస్తారు. కానీ ఈ టర్మ్ లో మాత్రం ఎమ్మెల్యేలు మాత్రం నోరు జారిపోతున్నారు. తాడిపత్రిలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రతి రోజూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కూటమి పార్టీలకు తలనొప్పిగా తయారయ్యారు. మూడు పార్టీల్లోనూ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎమ్మెల్యేలు సృష్టిస్తున్నారు. కానీ అధినాయకత్వం ఏ చర్యలు తీసుకోలేకపోతుంది. ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్ధసారధి ఆ పార్టీ లైన్ కు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జనసేనలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానానాజీ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. ఇక టీడీపీలో కృష్ణాజిల్లాలోని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా అంతే. ఆయనను కట్టడిచేయడం ఎవరి వల్ల కావడం లేదు. తొలిసారి గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ నేతలను ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో పాల్గొని చంద్రబాబుకు దగ్గరై కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు టిక్కెట్‌ను సంపాదించారు. చివరకు సీనియర్ నేతలు జవహర్‌ను కూడా పక్కన పెట్టి కొలికపూడికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయిన వెంటనే తన వైఖరిని పూర్తిగా మార్చారు. సొంతపార్టీ నేతలనే వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. తిరువూరు నియోజకవర్గంలో ఒక ఇంటిని కూల్చివేయడానికి తానే కుర్చీ వేసుకుని కూల్చేందుకు చేసిన ప్రయత్నం కూడా విమర్శలకు దారి తీసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి క్లాస్ పీకినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఇటీవల కొలికపూడి కమ్మ సామాజికవర్గం నేతలపై చేసిన వ్యాఖ్యలు పెద్దదుమారమే రేపాయి. తిరువూరులో తక్కువ శాతం ఉన్న కమ్మ సామాజికవర్గం నేతల ఆధిపత్యం ఏంటని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. అన్నిపదవులు, ప్రధానమైనవన్నీ కమ్మవారికే కావాలంటే ఎలా? అని ప్రశ్నించారు. టీడీపీ గెలుపునకు కారణమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు ఎలా వస్తాయని, కమ్మోళ్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన గట్టిగా కృష్ణా జిల్లాలో ప్రశ్నించడంతో ఆయన వైఖరిపై తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. కొలికపూడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని తిరువూరులోని ముఖ్య నేతలతో పాటు కమ్మ సామాజికవర్గం నేతలు కూడా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. లోకేష్ కూడా ఆయన వైఖరిని తప్పుపట్టినట్లు చెబుతున్నారు.



తాజాగా తిరువూరు నియోజకవర్గంలోని గొపాలపురంలో ఒక రహదారికి సంబంధించి ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తలదూర్చారు. వారిలో ఒక వర్గానికి అండగా నిలబడ్డారు. అయితే ఎమ్మెల్యే కొలికపూడి తమను కొట్టి అవమానవర్చారంటూ భూక్యా చంటి పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వైసీపీ వార్డు సభ్యురాలిగా ఉన్న భూక్యాచంటిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే తలదూర్చి పార్టీకి తలనొప్పిగా మారారంటున్నారు. అయితే భూక్యాచంటికి ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పారు. దీనిపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు అందింది. ఈ వివాదానికి సంబంధించి కొలికపూడి నుంచి వివరణ తీసుకోవాలని చంద్రబాబు పార్టీనేతలను ఆదేశించారు. మొత్తం మీద ఎమ్మెల్యే కొలికపూడి పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. ఆయనకు ఎన్నిసార్లు చెప్పినా ఆగేట్లు లేదని, ఆయనను వదిలించుకోవడమే మేలన్న అభిప్రాయం పార్టీ అధినాయకత్వంలో మొదలయిందంటున్నారు.

# మోడీ స్కూల్లో టీడీపీ

చంద్రబాబు ఆలోచన. అందుకు మూడు పార్టీలూ కలసి పోటీ చేస్తాయి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ బలమైన శత్రువు. జగన్ ను అంత తేలిగ్గా చంద్రబాబు అంచనా వేయరు. ఎందుకంటే 2024 ఎన్నికల్లోనూ జగన్ ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లు తెచ్చుకున్నారంటే ఆషామాషీ కాదన్న సంగతి నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. ఐదు శాతం ఓట్లు పెరిగినా సీట్లు గల్లంతవుతాయి. అందుకే జగన్ కు బలమైన ప్రాంతాల్లో చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేక స్ట్రాటజీలతో చంద్రబాబు వెళుతున్నట్లే కనిపిస్తుంది. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే మరొక వైపు జగన్ ను మరింత బలహీనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు నిరంతరం స్కెచ్ వేస్తుంటారన్నది కాదనలేని వాస్తవం. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ప్రయోగించినట్లు సమాచారం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు యువతలోనూ, సామాజికవర్గంలోనూ బలమైన పట్టుంది. రాయలసీమలో జగన్ బలం తక్కువేమీ కాదు. అక్కడ రెడ్డి సామాజికవర్గం ఎక్కువ కావడంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో పాటు టీడీపీ వ్యతిరేక ఓట్ల శాతం ఒకింత ఎక్కువగానే ఉన్నాయి. కానీ గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా రాయలసీమలోనూ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పవన్ కల్యాణ్ కూడా ఒక కారణమని ఆయన నమ్ముతున్నారు. అందుకే జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే కేవలం వైసీపీని మూడు సీట్లకే పరిమితం చేయగలిగామన్నా, ఎన్నడూ గెలవని సీట్లను గెలుచుకున్నా, సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గాలను సొంతం చేసుకున్నా అందులో పవన్ కల్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. బలిజ సామాజికవర్గం ఓట్లను... అందుకే రాయలసీమపై పవన్ కల్యాణ్ ను చంద్రబాబు ప్రయోగించినట్లే కనపడుతుంది. పవన్ కల్యాణ్ పర్యటించకున్నా ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి బలంగా ఉంటుంది. ఇక కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో తెలుగుదేశం పార్టీ పట్టు సడలదు. ఇక రాయలసీమలో దాదాపు యాభై రెండు నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకోవాలంటే అంత సులువు కాదు. జగన్ ను దెబ్బకొట్టాలంటే అక్కడ ఉన్న మరో బలమైన సామాజికవర్గం బలిజలను తమవైపునకు తిప్పుకోవాలి. అందుకే పవన్ కల్యాణ్ తరచూ కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. చంద్రబాబు సూచనల మేరకే పవన్ కల్యాణ్ సీమ జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారని సమాచారం. కడపలో కూడా క్యాంప్ కార్యాలయం ప్రారంభిస్తానని పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన వెనక కూడా ఇదే ప్రధాన కారణం అని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు స్కూలులో సిలబస్ మారినట్లే కనిపిస్తుంది.

## క్యూ ఆర్ కోడ్‌లో రేషన్ కార్డులు

**కర్నూలు :** ఏపీలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. నవ దంపతులకు కొత్త కార్డులు జారీ చేయనుండగా, పేర్ల మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులకు చరమగీతం పాడడంతో పాటు అత్యాధునిక కార్డులను అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ సన్నాహాలు ప్రారంభించారు. ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండనుండగా.. అందులో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు ఉండనున్నాయి. రేషన్ పంపిణీ సమయంలో ఆ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపితే.. వెంటనే కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం.. అధికార యంత్రాగం, ప్రభుత్వం వివిధ పనుల్లో బిజీబిజీగా గడుపుతోంది. తీరికలేని హడావిడిలో ఉండడంతోనే.. కార్డుల ఆమోదం, జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం హయంలో కొత్తగా పెళ్లైన వాళ్లకు వెనువెంటనే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ.. కొన్ని నెలలకే ఆ విధానాన్ని పక్కన పెట్టేశారు. ఆరునెలలకు ఓ సారి మాత్రమే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దాంతో.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరు చేయాల్సిన కొత్త కార్డులు చాలానే మిగిలిపోయాయి. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారంరాష్ట్రంలోని చాలా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి. దాంతో.. అనేక పథకాల లబ్ధిదారులు నష్టపోతున్నారు. పేర్లు తేడాగా ఉంటున్న కారణంగా చాలా పథకాలకు అనుసంధానించేందుకు వీలు కావడం లేదు. పైగా..ఆన్ లైన్ విధానాన్ని సైతం ఆపేయడంతో.. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఈ సమస్యలన్నింటినీ ఈ సారి నూతన కార్డుల జారీ సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. 3.36 లక్షల రేషన్ కార్డు సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో.. 70 వేలకు పైగా నవదంపతుల నుంచి అందిన దరఖాస్తులుగా చెబుతున్నారు. కార్డుల్లో విభజన కోసం 46 వేలకు పైగా, కొత్త సభ్యుల చేరికలకు 2 లక్షల 13 వేలు, సభ్యులను తొలగించేందుకు 36 వేలు, అడ్రస్ మార్పుల కోసం 9 వేలకు పైగా దరఖాస్తులు అందగా.. రేషన్ కార్డుల్ని సరెండర్ చేసేందుకు 685 మంది సిద్ధంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలా.. అన్ని రకాలుగా చూస్తే మరో 2 లక్షల రేషన్ కార్డులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల అంచనా. దాంతో.. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.50 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

## సమక్షంలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 13)**

నగర పంచాయతీలోని కాటూరివారిపాలెం గ్రామంలో మార్కాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు శ్రావణి వెంకటేశ్వర్లు నాయకత్వంలో శ్రావణి యూత్ ఫోర్స్ కాటూరివారి పాలెం వారు సోమవారం సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళా మణులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణకి జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు వారి ధర్మపత్ని విజయ గౌరీలు సాదర స్వాగతం పలికారు. పొదిలి శ్రావణి ఎస్టేట్స్ నందు గల ప్రముఖ దేవస్థానం శ్రీ వెంకటేశ్వరస్వామి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం

(తరువాయి 4లో...)

# సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి

## విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 13)**

సంక్రాంతి, కనుమ పర్వదినాల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వేళ తెలుగు లోగిళ్ల అలనాటి అనుభూతులకు వేదికలుగా మారతాయ న్నారు. ప్రత్యేకించి గ్రామాల్లో నెలకొనే సందడి అనిర్వచనీయమైనదని, ధాన్య సిరులు, సిరి సంపదలతో రైతులు జరుపుకునే సంక్రాంతి వేడుక తెలుగువారి సాంప్రదాయాలకు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించిందన్నారు. మనందరిలో ప్రేమ, ఆప్యాయత, స్నేహం, సోదరభావం ఆవశ్యకతను ఆలోచనలను సంక్రాంతి పండుగలు ప్రేరేపిస్తుందన్నారు. అలాగే పతంగుల సందడిలు, భోగి మంటలు, పిండి వంటలు, గ్రామాల్లో సంక్రాంతి శోభను ఇనుమడింపజేస్తాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు.



# కల్యాణం కమనీయం

**అంగరంగ వైభవంగా గోదా రంగనాయక స్వామి కల్యాణం**
**కళ్యాణ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగరావు, మణ్యం ఫణి కుమార్ దంపతులు**
**శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీ గోదా రంగనాధ స్వామి తిరు కల్యాణ మహోత్సవం**
**కల్యాణం తిలకించిన భక్తులు**
**గోవింద నామ స్మరణతో తరించిన భక్త జనసందోహం**

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 13)**

ధనుర్మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సోమవారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి, మణ్యం ఫణి కుమార్, శిద్దా పాండురంగారావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అందుకొని అనంతరం శ్రీ గోదాదేవి తిరు కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు కళ్యాణం సందర్భంగా స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శిద్దా కుటుంబ సభ్యులు శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు, శిద్దా పెద్ద బాబు, సాయి బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు, భక్తులు శ్రీ గోదాదేవి సమేత రంగనాధ స్వామి వారి తిరు కళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ధనుర్మాసం పునస్కరించుకొని శ్రీ హరిహర క్షేత్రంలో ప్రాతఃకాలంలో పంచ కలశ స్థాపన, 30వ పాశురం సమర్పణ, అలంకరణ నిర్వహించారు. అనంతరం కల్యాణ ఘట్టంలో స్వామి వారికి సభా ప్రార్ధన, విష్వక్షేశణ ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధన్, యజ్ఞోపవేతమ్, సమర్పణ, స్వామి వారికి అమ్మవారికి మధుపర్కాల సమర్పణ, మహా సంకల్పం, కన్యాదానం, సుమూహర్త, మాంగళ్య ధారణ, ముత్యాల అక్షతారోహన, మహా మంగళ హారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అనంతరం స్వామి వారికి అమ్మవారికి ఊంజల సేవ, వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్యాణ ఉభయ దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు వెంకట హరి కుమారా చార్యులు, బృందం గోదాదేవి కల్యాణ క్రతువు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. ఒంగోలు కు చెందిన పెద్ద కృష్ణ గురు స్వామి బృందం ఆలపించిన భక్తి పాటలు భక్తులను అలరించాయి.ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,హరికృష్ణ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. (తరువాయి 4లో...)

# పాపం..ప్రాణం కోసం!

- అరుదైన వ్యాధితో పోరాడుతున్న మూడు నెలల చిన్నారి
- వైద్యం ఖరీదు రూ.16 కోట్లు
- పేదరికంతో అంత డబ్బు పెట్టలేకపోతున్న చిన్నారి కుటుంబీకులు
- ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు
- మొదటి బిడ్డను 52 రోజులకే కోల్పోయిన వైనం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి చిన్నారి వ్యవహారం
- పోలీస్ బాస్ కరుణిస్తే పాప బ్రతికినట్లే







చిన్నారి అస్మా హుమైరా తండ్రి షేక్షావలిల

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 13)**

అవును షేక్ షేక్షావలి, షబానాల అల్లారు ముద్దల కుమార్తె అస్మా హుమైరా. షేక్షావలి గతంలో ప్రకాశం జిల్లా దర్శి పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తు ప్రస్తుతం ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. షబానా గృహిణి. వారికి మూడు నెలల 12 రోజుల చిన్నాజరి అస్మా హుమైరా ఉంది. అస్మా హుమైరా రోజు, రోజుకు ఆరోగ్యం క్షీణించిపోవడం, కండరాలు బలహీనపడడంతో ఆ చిన్నారిని బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్లో చేర్పించారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన పిమ్మట ఆ చిన్నారి ఎస్ఎంఏ టైప్ 1 వ్యాధితో పోరాడుతుందని గుర్తించారు. ఆ చిన్నారికి ఆరు నెలల వయస్సు వచ్చేలోపు రూ.16 కోట్లు ఖరీదైన ఇంజెక్షన్ వేయిస్తే బతుకుతుందని వైద్యులు తెలిపారు. అయితే ఆ పాప తల్లిదండ్రులకు అంత ఆర్ధిక స్థోమత లేదు. దీంతో దాతల కోసం చేతులు జోడించి తన చిన్నారి కూతురును బతికించాలని, అందుకోసం సహాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు.

(పూర్తి వార్త మెయిన్ పేజీలో).....

# కల్యాణం కమనీయం






## శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

కాటూరివారిపాలెంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు హాజరై బహుమతులు అందజేశారు. పండుగలా ఈ సంక్రాంతి సంబరాలకు తనను ఆహ్వానించిన కాటూరివారిపాలెం శ్రావణి యూత్ ఫోర్స్ వారికి, శ్రావణి వెంకటేశ్వర్లుకి రాయపాటి అరుణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## ఆంజనేయులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కంభంపాటి అనిల్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 13)**
మాచర్ల పట్టణంలోని 13వ వార్డు రింగ్ రోడ్డు సెంటర్లో నివాసం ఉంటున్న కందుకూరి ఆంజనేయులు (50) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ ఆంజనేయులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మట్టి ఖర్చులు నిమిత్తం 5000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు భవనాసి వెంకటేశ్వర్లు, కర్నాటి రవితేజ, సాయి తదితరులు ఉన్నారు.

## భోగభాగ్యాలను ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 13)**
గడిచిన కాలాల కష్టనష్టాలను భోగి మంటల్లో వదిలేసి ప్రతిపల్లెకు పండుగను తెచ్చే విధంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని స్వాగతిద్దామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, సిటీ పర్యవేక్షకులు గునుకుల కిషోర్ తెలిపారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రజలందరినీ కుటుంబ సభ్యుల వలరమే ఆదరిస్తూ అన్ని మతాల పండుగలను నిర్వహిస్తూ ఆదరిస్తున్న పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు అను నిత్యం ప్రజలకి సేవ చేస్తున్నారన్నారు. 47వ డివిజన్‌లో భోగి పండుగ వేడుకలలో మున్సిపల్ శాఖా మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరి నారాయణ సతీమణి రమాదేవి, తెలుగుదేశం డివిజన్ ఇంచార్జ్ ధర్మవరపు సుబ్రహ్మణ్యం, ధర్మవరపు గణేష్, 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, 47వ డివిజన్ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి శ్రీమంతుల కిషోర్, ఇతర జనసేన, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా ఓబీసీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 13)**
మాచర్ల పట్టణంలో ఓబీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంజర్ల ఆదిలక్ష్మి జన్మదిన వేడుకలను ఆమె ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పలువురు మహిళలు గంజర్ల ఆదిలక్ష్మి చేత కేక్ కట్ చేయించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళ హక్కుల కోసం, సమస్యలపై నిరంతరం పోరాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటూ అందరికీ తలలో నాలుకగా ఉండే మనస్తత్వం కలిగిన మంచి మనిషి ఆదిలక్ష్మి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, శ్రీనివాసు, తురక అంజమ్మ, శివమ్మ, కటకం రమణ, గాడిపత్రి శ్రీదేవి, తురక సీతమ్మ, శివలక్ష్మి, అమూల్య, నాగమ్మ, పలువురు ఓబిసి మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)**
తెలుగు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సుఖ, సంతోషలతో జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. జిల్లా ప్రజలందరూ సంక్రాంతి, కనుమ పండుగలను ఇంటిల్లపాది, బంధువులు స్నేహితులు మధ్య ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలని ,ఆ దేవదేవుని కృపతో సిరి సంపదలు, భోగ భాగ్యాలతో, రైతుల ఇంట ధాన్యపు రాసులతో, పశు సంపదతో, ఆయురారోగ్యాలతో సుఖ,సంతోషాలతో జీవించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రకాశం జిల్లా ప్రజలకు సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## చేవూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు
### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

**(షణ్ముఖ వెలుగు, గూడ్లూరు, జనవరి 13)**
చెన్నై నుంచి కరీంనగర్ వెళుతున్న కారు ఎన్ హెచ్ 16 చేవూరు రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటన సోమవారం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న రావూరుకి చెందిన సరస్వతి, వెంకటేశ్వర్లు (54) అక్కడికక్కడే మృతి..కారులో పయనిస్తున్న అధ్విక రాజ్ (4) అనే పాప కూడా మృతి చెందింది. కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలు,కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న గుడ్లూరు పోలీసులు తెలిపారు.




# దళిత నేత నీలం కృషితో మాదిగ యువకుని బలవన్మరణం కేసు

## ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసుగా మార్పు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 13)

11 నెలలు తరువాత హతుని భార్య సలోముకి నీలం సమక్షంలో యాక్ట్ మెమోను పొదిలి ఎస్ఐ వి వేమన అందజేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మగులూరి రవి కేసు విచారణ అధికారిగా దర్శి డీఎస్పీని నియమించారు. 11 నెలల క్రితం పొదిలిలో ఇతర కులాలచే వేధించబడి మాగులూరి రవి అనే మాదిగ యువకుని బలవన్మరణం కేసులో దళిత నేత నీలం నాగేంద్రం కృషితో ఎట్టకేలకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గా మార్చారు. సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు పొదిలి ఎస్సై వేమన మగులూరి రావు బలవర్మనా కేస్ ను ఎస్సీ, ఎస్టీ కేస్ గా మార్చి దళిత నేత నీళ్ళం సమక్షం లో హతుని బార్య సలోముకి అందయజేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన పొదిలి ట్రైలర్స్ కాలనీ లో మాగులూరు రవి అనే మాదిగ యువకుడు బి.సి కులానికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధ వేధింపులకు గురి అవి మాధవి అనే మహిళ ఇంట్లో ఊరు వేసుకొని బలవన్మరణం చెందాడన్నారు. ఈ ఘటన ఫిబ్రవరి 7వ తేదీన జరుగగా పొదిలి పోలీసు వారు క్రైమ్ నెం 35/2024 అనుమాన స్పద మృతి కేసుగా నమోదు చేసారన్నారు. 33 సంవత్సరాలు కలిగిన మాగులూరి రవి బి.సి కులానికి చెందిన మాధవి అను మహిళతో సహజీవనం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తన సంపాదనను ఆమె కుటుంబానికి వెచీచేవారన్నారు రవి కుటుంబ సభ్యులు కూడా సదరు మహిళ తో సంబందాన్ని వదులుకోవాలని నచ్చ చెప్పారు. ఈ క్రమంలో మాధవి భర్త భాస్కర్ మరియు వాళ్ల బంధువులు కొందరు రవి ఇంటికి వచ్చి రవిని చంపుతామని బెదిరించి వెళ్లారు. మాధవి ఇంటికి వైపు వెళ్లొద్దు అని చెప్పిన రవి ఇంట్లో నుంచి డబ్బులు బంగారం తీసుకుని మరలా మాధవి ఇంటికి వెళ్లాడు రాత్రి ఇంటికి రాలేదు తీరా చూస్తే మాగులూరి రవి తన సహజీవనం చేస్తున్న మాధవి ఇంట్లో శవమై తేలాడు తన చావుకి కారణం తురిమెళ్ళ నరసింహచారి మరియు మాధవి భర్త భాస్కర్ అని సూసైడ్ లెటర్ రాశాడు. తన వద్ద డబ్బు బంగారం తీసుకుని మాధవి నరసింహాచారి తో సన్నిహితంగా ఉంటుందని నరసింహ చారి నన్ను డబ్బులు అడిగితే చంపుతానని బెదిరించినట్లు సూసైడ్ లెటర్ లో రాసి మరి మాధవి ఇంట్లో ఉరివేసుకొని చనిపోయాడు మాగులూరి రవి శవానికి పొదిలి ప్రభుత్వ వైద్యశాలలోనే పోస్టుమార్టం జరిగింది అప్పటి నుంచి పొదిలి ఎస్ఐ మగులూరి రవి యొక్క పోస్ట్ మార్టం రిపోర్ట్ తెపించలేదన్నారు బాధితులు భార్య బంధువులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. అంతట తమకు న్యాయం జరగాలని ఒంగోలులో ఉన్న దళిత నేత నీలం నాగేంద్రను సెప్టెంబరు నెలలో ఆశ్రయించారన్నారు. అంతట నీలం నాగేంద్ర వెంటనే పొదిలి పోలీస్ స్టేషన్‌కు వచ్చి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లును కలిశారు. పోస్టుమార్టం రిపోర్టు ఇంకా రాలేదని సీఐ తెలిపారు ఈ కేసులో ఎస్సీ ఎస్టీ ఆక్ట్ రాదని షెడ్యూల్లో ఉందని సిఐ చెప్పారు ఏడు సంవత్సరముల కంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం ఉన్న ఐపిసి కేసుల్లో 306,307 మరియు 326 కేసుల్లో ఎస్సీలు బాధితులు అయితే ముద్దాయిలు ఇతర కులానికి చెందినవారు. అయితే ఎస్సీ,ఎస్టీ యాక్ట్ వేయాలని పొదిలి సిఐ వెంకటేశ్వర్లకు వివరించారన్నారు. అంతట సెప్టెంబర్ నెల 23వ తేదీన జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ లో మంగుళూరి రవి భార్య సలోమీ చేత ఫిర్యాదు చేయించామన్నారు. ఎట్టకేలకు నెలరోజుల క్రితం దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణకి ఫిర్యాదు చేస్తే పొదిలి ఎస్సై పోస్టుమార్టం రిపోర్టు తప్పనిసరై తెప్పించారన్నారు. కానీ దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ కూడా ఈ కేసులో ఎస్సీ ఎస్టీ ఆక్ట్ వేయించలేదన్నారు లీగల్ ఒపీనియన్ కోసం పబ్లిక్ పాసిక్యూటర్‌కు లేఖ రాశామని పొదిలి ఎస్ఐ వేమన దళిత నేత నెలంకు తెలిపారు. పది నెలలు అయినా మాదిగ యువకుని బలవన్ మరణం కేసులో పోస్టుమార్టం రిపోర్టు తెప్పించడానికి 9 నెలలు ఒపీనియన్ తెప్పించడానికి పది నెలలు పడుతుందా అని దళితనేత నీలం నాగేంద్ర ప్రశ్నించారు. ఈ కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయడానికి లీగల్ ఒపీనియన్ అవసరం లేదని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పట్ల పోలీసు అధికారులకు అవగాహన ఉంటే చాలు అన్నారు.మాదిగ యువకుడు ని బలవర్మనా కాదని హత్య అని హతుడు మగులూరి రవి భార్య తల్లితండ్రులు బంధువులు ఇప్పటికి ఆరోపిస్తున్నారు .పొదిలి పోలీస్ స్టేషన్ కోల్డ్ స్టోరేజ్ లో 11 నెలలు గా ఉన్న మగులూరి రవి కేస్ ఎట్టకేలకు నీలం కృషి తో పోస్టుమార్టం వచ్చి ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గా మారింది. మగులూరి రవి కేసును ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణను ఇన్విస్టిగేషన్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. పొదిలి ఎస్ఐ వి వేమనను కలిసిన వారిలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి కకుమాను రవి, కసుకుర్తి రాజు, మక్కెన కుమార్, రవి కుటుంబ సభ్యుల ఉన్నారు.




# గ్రామంలో పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించిన సర్పంచ్ రిబ్కా వెంకటరత్నం





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జనవరి 13)

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం గ్రామంలో పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను శుభ్రం చేయించారు. గ్రామ ప్రజలందరూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని గ్రామం పరిశుభ్రంగా ఉండడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం కోరారు. కార్యక్రమంలో గుడిపాడుపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, వార్డ్ సభ్యులు కటికల అశోక్, గోన రమేష్, గోన షద్రక్, పల్లెపోగు నాని, శ్రీరామ్ నాగరాజు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

### సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జనవరి 13)

తెలుగు ప్రజల పండుగ సంక్రాంతి అని ఆ పండుగను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి సర్పంచి కటికల రిబ్కా వెంకటరత్నం అన్నారు . సంక్రాంతి సందర్భంగా గ్రామంలో వీధులలో జంగిల్ క్లియరెన్స్ బ్లీచింగ్ పనులను వార్డు సభ్యులు కటికల అశోక్ నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం, గుడిపాటిపల్లి గ్రామ ప్రజలందరికీ వైసిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు కటికల వెంకటరత్నం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . ప్రజలందరూ ఆనందకర వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 13)

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, సంక్రాంతి సకల శుభాలు అందించాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని, కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పర్వదినాన ముంగిళ్ళ ముగ్గులతో, హరిదాసు గానాలతో, వాకిళ్ళ ముందర గంగిరెద్దుల విన్యాసాలతో సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు.

# ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

### - ముఖ్య అతిథిగా హాజరైన ఆర్యవైశ్య - రాష్ట్ర సంఘ నేత ముక్కాల ద్వారకానాథ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 13)

నెల్లూరు నగరంలోని స్థానిక పాండురంగ అన్నదాన సమాజం సమీపంలో ముక్కాల ద్వారకానాథ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖుల దాతల సహకారంతో పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సంక్రాంతి సందర్భంగా ఆదివారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నేత నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకునేందుకు సంక్రాంతిను పురస్కరించుకొని ప్రతి ఏడాది నిత్యవసర వస్తువులను అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘీయులందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నేతలు బైసాని జ్యోతి ప్రసాద్, శ్రీరామ్ సురేష్, ఒమ్మిన మురళీకృష్ణ, పేర్ల సీతారామారావు , కోట సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.










# వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసచారి ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 13)

స్థానిక పాత ఊరు వడ్డెర బజారులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కన్నెగంటి శ్రీనివాసచారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయానికి చేరుకున్న శ్రీనివాసాచారికి దేవస్థాన కమిటీ చైర్మన్ ఉప్పుతోళ్ల గోవిందరాజులు స్వాగతం పలికారు. అర్చకులు భరత్, రాఘవాచార్యులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్ఛలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాసచారిని ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుతోళ్ల గోవిందరాజు, కమిటీ సభ్యులు ఓరుగంటి చెన్నకేశవరావు, కొమర శ్రీనివాసరావు, అనంత రాములు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం జెడ్పీ హైస్కూల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 13)

మండల పరిధిలోని భీమవరం జెడ్పీ హైస్కూల్ నందు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా సంక్రాంతి సెలవులు ఇచ్చే ముందు రోజు పాఠశాలలోని బాలికలకు పోటీలు నిర్వహించగా బాలికలు పెద్ద ఎత్తున పాల్గొనడం తో పాఠశాలలో పండుగ సందడి నెలకొంది. సీనియర్స్ విభాగంలో 9వ క్లాస్ విద్యార్థినులు అనురాధ, శ్రావణి జూనియర్స్ విభాగంలో సెవెంత్ క్లాస్ విద్యార్థులు శైలజ వైష్ణవిలు బహుమతులు సాధించగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు అందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రసాద్, హనూక్ అభిషేక్, మస్తాన్ వలి, హేమలత మేడం, చిట్టిబాబు, సుబ్బారావు, సిబ్బంది పాల్గొనగా మొత్తం కార్యక్రమాన్ని మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.

# టీటీడీ చైర్మన్, ఈవోలు బాధ్యత వహించాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 13)

తమరు గతంలో మహిళలపై అత్యాచారం, హత్య జరిగితే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, హెూం మంత్రి సమర్థవంతంగా పనిచేయడం లేదని వ్యాఖ్యానించారు. అదే నేను హెూం మంత్రి అయితే పాలన మరోలా ఉండేదని మాట్లాడారు. రాష్ట్ర హెూం మంత్రి అనిత దళిత మహిళ కాబట్టి, మహిళ అని కూడా చూడకుండా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. తాజాగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మరణించారు. మరెందరో క్షతగాత్రులైనారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత మంత్రి, టీటీడీ చైర్మన్, ఈవోలు బాధ్యత వహించాలని మీరు ఎందుకు గట్టిగా నిలదీయలేదు. దీన్ని రాష్ట్ర ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలి. ఈ సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం మీపై ఉందని ఆల్ ఇండియా అమ్మ పార్టీ, వీరమాచినేని శివ స్వర్ణ కుమారి, మచిలీపట్నం తెలిపారు.

# యువత అభివృద్ధి కే చంద్రశేఖరుడు ఎమ్మెల్యే ఫోటోకి బార్లు తీరిన యువత

## ఇటువంటి నాయకుడు మాకు గతంలో ఎందుకు లేరు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 13)

ప్రజల పక్షాన నెలబడే నాయకుడంటే ఇలా ఉండాలని ఒకరిని చూస్తే పెట్టబుద్ధి అవుద్ది మరొకరిని చూస్తే మొట్టబుద్ధి అవుద్ది. ఇది ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితి. యువత అభివృద్ధి పరిచే విదంగా ఆయన చేసే కార్యక్రమాలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకోని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ చరిత్రలో నిలిచారు. గతంలో సైతం పలువురు నాయకులు నాలుగు అర్ధ దశాబ్దాలుగా చరిత్రలో నిలిచారు కానీ మంచోడిగా పేరుగాంచిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను దాటి వెళ్లే సత్తా ప్రస్తుతం ఎర్రగొండపాలెం లో నియోజకవర్గంలో లేదు అన్న మాట మాత్రం వాస్తవం. కేవలం ఎన్నికల ముందు మూడు నెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన తాటిపర్తి రాజకీయ చరిత్రలో ఎన్నడూ ఎవరికి లేని అభిమానాన్ని ఆయన పొంది ఉన్నారు. ప్రతి రాజకీయ నాయకుడి పై పలు ఆరోపణలు ఉన్నా కూడా మంచోడిగా పేరుగాంచిన ఎమ్మెల్యే పేరు మాత్రం భవిష్యత్తులో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పోటీ చేసే ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకునే పరిస్థితి. ఈ క్రమంలోనే రాజకీయాలతో నాకు పని లేదు అన్న రీతిలో చంద్రశేఖర్ అన్న రాజకీయం చేస్తున్నారు. నియోజకవర్గంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. సుమారు 40 పైచిలుకు గ్రూపులు టోర్నమెంట్లో పాల్గొనడం విశేషం.. ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని ఎర్రగొండపాలెం నియోజకవర్గ నా స్వగృహం అని నియోజకవర్గ ప్రజలంతా నా స్వంత వారు అంటూ ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తన సొంత నిధులతో నియోజకవర్గ కేంద్రంలో సంక్రాంతి టోర్నమెంట్ను ఆయన ప్రారంభించి స్వయాన పోటీలలో పాల్గొన్నారు. ఇటువంటి నాయకుడు కదా మాకు కావాల్సిందంటూ నియోజకవర్గ ప్రజల సైతం మంత్రి చేపట్టిన కార్యక్రమాన్ని అభినందనలు విశేషం. ప్రారంభ కార్యక్రమానికి పలువురు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి ఉడుముల శ్రీనివాసరెడ్డి సర్పంచి రామావత్ అరుణబాయి నాయకులు ఏ కుల ముసలారెడ్డి కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి సయ్యద్ షాబీర్ భాష షేక్ వలి లతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంలో నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్లు ఒంగోలు మూర్తిరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రామవత్ అరుణబాయి, మండల నాయకులు ఏకుల ముసలారెడ్డి, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, షేక్ వలి, సయ్యద్ జబీబుల్లా, సర్పంచులు తమ్మినేని సత్యనారాయణరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, పుల్లలచెరువు వైసిపి సీనియర్ నాయకులు కుందూరు ఉమామహేశ్వరరెడ్డి, కొర్లకుంట్ల జానకి రఘు, నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.







# ఘనంగా ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)





తిరుమల తిరుపతి దేవస్థానం అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో 30 రోజుల నుంచి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసింది. ఫలశృతికి సంబంధించిన 30వ పాశురంలోని అంతరార్థాలను ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వివరించారు. గోదాదేవి ధనుర్మాస వ్రతాన్ని నిర్వహించి శ్రీరంగనాథుడిలో ఐక్యమైన రోజు భోగి పండుగగా జరుపుకుంటామని అన్నారు. జీవాత్మను పరమాత్మలో ఐక్యం చేసేది తిరుప్పావై వ్రతం అని తెలిపారు. మాల మార్పిడి చేసి గోదా రంగనాధుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, పద్మావతి దంపతులను గీతా మందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు, భక్త బృందం కృష్ణ, సురేఖ, దోగిపర్తి సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి మువ్వల సుబ్బారావు, విజయలక్ష్మి, గుర్రం రాజేష్ ఘనంగా సత్కరించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు.

### సంతపేట సాయిబాబా మందిరంలో తిరుప్పావై ప్రవచనాలు

సంతపేట సాయిబాబా మందిరంలో మహిళా యువసేన అధ్యక్షురాలు దామచర్ల ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు ఘనంగా ముగిసాయి. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు నెలరోజులుగా తిరుప్పావై ప్రవచనం చేశారు. 30వ పాశురం ప్రవచనంతో ధనుర్మాస వ్రతాన్ని ముగించారు. అనంతరం ప్రముఖ వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో గోదా శ్రీ రంగనాధుల కళ్యాణాన్ని రమణీయంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అలహరి చెంచాలరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది.





# అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం సహాయనిధి









## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 13)

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లోని బాధితులు 14 మందికి రూ.13,68, 719లను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ అనారోగ్యానికి సంబంధించి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, పార్టీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, బోయిళ్ల కొండపనాయుడు, గొంది నర్సింగరావు, పొడపాటి మహేష్, మాదాల రవికుమార్, సోమినేని కొండలరావు, రావుల రవి, నూతలపాటి బుల్లియ్య, పతంగి బాలకృష్ణ, అవనిగడ్డ నాంచార్లు, యనమల రామారావు, మోదేపల్లి నారాయణ, ముచ్చు వేణు, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

# భోగి పండగ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా దంపతులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

ఒంగోలు లాయర్ పేటలోని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో జరిగిన భోగి పండగ వేడుకలలో కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకల్లో శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు, మణ్యం ఫణి కుమార్ దంపతులు సంప్రదాయ పద్దతిలో భోగి మంటలు వేసి అగ్ని దేవునికి, సూర్య భగవానునికి నమస్కారం చేసుకున్నారు. గంగిరెద్దులకు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండగ అందరికి శుభం కలిగించాలని, పాడి పంటలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యలు, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు కోరారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నట్లు శిద్దా రాఘవరావు దంపతులు తెలిపారు.

# సంక్రాంతి పండగ శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలు సిరి సంపదలతో సంతోషాన్ని కలిగించే సంక్రాంతి పండగ మీకు సుఖ, సంతోషాలను కలిగించాలని కోరుతూ అందరికీ మకర సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంక్రాంతి పండగ మీరు, మీ కుటుంబ సభ్యులు పాడిపంటలతో సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి నిరుద్యోగ యువతీ, యువకులకు శుభవార్త



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 13)

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని యువతీ, యువకులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం శుభవార్త తెలిపారు. వెల్దుర్తిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన వివరాలను వెల్లడించారు. తిరుపతిలోని ప్రముఖ కంపెనీ మాచర్ల నియోజకవర్గం పరిధిలోని యువతి యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్చలు జరిపామని అందుకు సంబంధిత కంపెనీ యువతకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ ఐటిఐ ప్లస్ అప్రెంటీస్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.12 వేలు నుండి రూ.22 వేలు వారి యొక్క ప్రతిభ ఆధారంగా వేతనాలు చెల్లించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. సుమారు 1000 మందికి ఉపాధి కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈనెల 15 తారీకు లోగా నిరుద్యోగ యువతీ, యువకులు క్యూఆర్ కోడ్ ద్వారా గాని, వెబ్సైట్ లింకు ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ రహిత ప్రాంతంగా మాచర్ల నియోజకవర్గాన్ని తీర్చిదిద్దటమే తన లక్ష్యమని తెలిపారు.

# ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు

## పామూరు మండల వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 13) పామూరు టౌన్, మండల ప్రజలకు ముందుగా పామూరు మండలం వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జిలకు వినూత్న నిరసన భోగి మంటల్లో కరెంట్ బిల్లులు





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 13)
రాష్ట్ర సీఐటీయూ, సిపియం పార్టీల పిలుపు మేరకు కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో కంభం మండల సీఐటీయూ కన్వీనర్ షేక్ అన్వర్ ఆధ్వర్యంలో బోగి మంటల్లో కరెంట్ బిల్లులు కాల్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అన్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు కరెంట్ బిల్లులు తగ్గిస్తామని రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విద్యుత్ చార్జీలు తగ్గించకపోగా ఇష్టానుసారంగా విద్యుత్ చార్జీలు పెంచారని, ఇది సరిపోగా స్మార్ట్ మీటర్ల పేర ఇంకొక మోసానికి తెరలేపిందని ఇలా చేయడంవలన సామాన్య ప్రజలపై అధిక భారం పడిందని పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు బిగించరాదని, ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంభం మండల సీఐటీయూ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా భోగి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 13) మండలంలోని అన్ని గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు భోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు వేసి సందడి చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు తమ స్వగ్రామానికి రావటంతో గ్రామాలన్నీ కళకళాడుతున్నాయి. సంక్రాంతి పండుగ మొదటి రోజు భోగి. పెద్ద పండుగను మొదలు పెట్టేది భోగీతోనే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భోగి పండుగను నిర్వహించుకుంటారు. భోగి రోజున ప్రజలు తమ ఇంట్లోని పాత వస్తువులను లేదా పనికిరాని వస్తువులను బయటకు తీస్తారు. భోగి మంటల్లో వాటిని వేసి తగలబెడతారు. ఈ సంప్రదాయానికి అర్థం పాత వస్తువులను వదిలేసి కొత్తవాటిని స్వీకరించడం సూర్యుడు దక్షిణాయణం నుండి ఉత్తరాయణానికి మారినప్పుడు ఈ పెద్ద పండుగను నిర్వహించుకుంటారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి తెలుగు ప్రజలకు ఇష్టమైన పండుగ పెద్ద పండుగ

## ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన పురపాలక శాఖ మంత్రి నారాయణ

## మంత్రికి అడుగడుగునా ప్రజల నీరజనాలు


(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 13)
తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇష్టమైన పండుగలలో ప్రధానమైన పండుగ, పెద్ద పండుగ మకర సంక్రాంతి అని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో నగరంలోని 40 వ డివిజన్ ములపేట 6వ డివిజన్ సెట్టిగుంట రోడ్డు, 3, 4 డివిజన్లో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా దేశానికి వెన్నుముక లాంటి రైతన్నలు పండించిన ధాన్యాన్ని తమ తమ ఇళ్లకు తీసుకొచ్చి వారి ఇష్ట దైవాలకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుంటారన్నారు. అటువంటి పెద్ద పండుగను తెలుగు రాష్ట్ర ప్రజలు ప్రపంచ దేశాలలో ఎక్కడ ఉన్నా ఎంతో ఇష్టంగా జరుపుకుంటారనీ తెలిపారు. గత ఎన్నికల్లో నా గెలుపు కోసం 3600 మంది టిడిపి కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి 74వేల భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. వారితో కలిసి భోగి వేడుకల్లో పాల్గొనడం చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందని కాంట్రాక్టర్లకు సైతం డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని తెలిపారు సుమారు లక్ష కోట్ల రూపాయల చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమలను స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు రు.1100 కోట్ల నిధులతో నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని 90 శాతం వరకు పూర్తి చేశామని త్వరలో మిగిలిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే క్రమంలో పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, బ్రహ్మం గుప్తా, ఆయా డివిజన్లో నాయకులు , కార్యకర్తలు వేడుకల్లో పాల్గొన్నారు.





# పోటా పోటీగా మనమూ పాడుదాం పాటల పోటీలు

## ప్రథమ బహుమతి సాధించిన దుర్గాప్రసాద్




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 13)
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నకేశవ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో మనమూ పాడుదాం సినీ పాట పోటీలు ఆదివారం రాత్రి పోటా పోటీగా జరిగాయి. స్థానిక మానుకొండ కళ్యాణ మండపం ఆవరణలో 22వ తెలుగు రాష్ట్రస్థాయి సినీ పాటల పోటీలు లయన్స్ జిల్లా సంస్కృత శాఖా అధ్యక్షులు డాక్టర్ ఎం కమలహాసన్ రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పాటలకు తెలుగు రాష్ట్రల స్థాయిలో 40 మంది గాయని గాయకులు పాల్గొన్నారు. కొత్త, పాత సినిమాల పాటలు గాయని గాయకులు పాడి ప్రేక్షకులను ఉర్రూతలు ఊ గించారు. హైదరాబాద్ చెందిన కె దుర్గ ప్రసాద్ శంకరాభరణం చిత్రంలోని ఓంకారనాదాను అనే పాట పాడి మొదటి బహుమతి రూ6 వేలు సాధించారు, రెండు వ బహుమతి వైజాగ్ చెందిన శివరాజు మాతృదేవోభవ.. పాట పాడి రూ5 వేలు, మూడో బహుమతి విజయవాడకు చెందిన మాధవి గుడి వెనుక నా స్వామి పాట పాడి బహుమతులు పొందారు. కన్సిలేషన్ బహుమతి శివ బాబు ఎవరివో.నీవెవరివో, చిలకలూరిపేట రాజ్ కుమార్ తుంబుర నారద అనే పాట, కే రాజు నువ్వు లేక అనాధలం, తోట సుబ్బారావు పయనించే ఓ చిలుకా.టి రామారావు మల్లెపూల మారనివి అనే పాటలు పాడి బహుమతులు పొందారు.న్యాయ నిర్ణీతలుగా రామారావు, ఉగ్గు నాగేశ్వరావు, బెల్లంకొండ భారతి, విశ్వేశ్వర రావు, ఎం అనురాధ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బచ్చు వెంకట సుబ్బారావు, ఫాస్ట్ రీజన్ చైర్మన్ డాక్టర్ ఎం రామచంద్ర రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, కొమర నాగేశ్వరావు, పాస్ట్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, వ్యాఖ్యాతగా పీవీ నరసరాజు, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి వ్యవహరించారు.

# నిరుపేదలకు బియ్యం, కూరగాయలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 13)
మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు మదర్ సేవా సమితి సభ్యులైన చెరుకూరి వెంకట నారాయణ (ఎల్ఐసి) ఆర్థిక సహాయంతో బాటనీ లెక్చరర్ పాలూరి అంజిరెడ్డి చేతుల మీదగా బియ్యం, కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో విజేత ఐఐటి అండ్ నీట్ అకాడమీ కరస్పాండెంట్ పసుపులేటి అరుణోదర్, ఆర్ఎంపి డాక్టర్ డి చెంచులు, మదర్ సేవాసమితి అధ్యక్షులు ఎస్ఎన్ రసూల్ పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీపల్లి మండలాన్ని చేర్చాలని కరపత్ర ప్రచారం

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 13)
వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీ పల్లి మండలాన్ని చేర్చాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాన్ని పంపిణీ చేశారు. కలుషిత నీటితో వేలమంది కిడ్నీవ్యాధితో అల్లాడుతున్నారు. మండలం మొత్తం మీద 24 చెరువులు ఉన్నప్పటికీ ఒక్క చెరువు కూడా ప్రతి సంవత్సరం నిండే పరిస్థితి లేదు. శాశ్వత నీటి సౌకర్యం లేని పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని కోరుతూ రైతు సంఘం నాయకులు కరపత్రాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కరణం రత్తయ్య, కరణం నర్సయ్యులు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టును పరిధిలో పీసీపల్లిని చేర్చకపోతే భవిష్యత్తులో ఎడారి అయ్యే ప్రమాదం ఉందని వారు తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఫిబ్రవరిలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో 2000 కోట్లను కేటాయించి త్వరగా పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం మండలంలో ఏ ఒక్క చెరువు కూడా శాశ్వత నీటి వనరులు లేవు కేవలం వర్షాల మీద మాత్రమే ఆధారపడటం ,వలన వరి సాగు కూడా తగ్గింది అన్నారు. మండలంలోని నీళ్లలో విషపూరితమైన రసాయనాలు ఉన్నాయని, ఆ నీటిని త్రాగటం వలన మండలంలో ప్రతి గ్రామంలో కిడ్నీ రోగులు ఉన్నారని వారు తెలిపారు .ఆంధ్రప్రదేశ్లో పిసీ పల్లి మండలం కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో మొదటి స్థానంలో ఉందన్నారు .కానీ పాలకులు ఇవేమీ పట్టించుకోకుండా మండలాన్ని నిర్లక్ష్యంగా వదిలేశారని తెలిపారు .ప్రభుత్వాలు మారిన పీసీపల్లి మండల వాసులు బ్రతుకులు మారలేదని కూడా వారు ఆవేద వెలిబుచ్చారు. కావున ప్రభుత్వం స్పందించి వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీపల్లి మండలాన్ని చేర్చాలని,వెలిగొండ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తయ్యేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని వీరు డిమాండ్ చేస్తూ, మండల కేంద్రంలో కరపత్రాన్ని విస్తృతంగా పంపిణీ చేశారు.



# సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులను, సంతోషాలను నింపాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

మన జీవన శైలితో ముడిపడిన సంప్రదాయ పండుగ సంక్రాంతిని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పిలుపునిచ్చారు. సంక్రాంతి వేడుకలో మొదటి రోజు భోగి పండుగను తెల్లవారుజామున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా సంప్రదాయ బద్ధంగా భోగిమంటలను వేశారు. తెలుగింట సంతోషంగా జరుపుకునే సంక్రాంతి మానవ సంబంధాలను పెంపొందిస్తుందని, పాత ఆలోచనలు, దుఃఖాన్ని వదిలివేసి సరికొత్త ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా రైతు కష్టానికి ప్రతిఫలంగా ధాన్యపు బస్తాలు వారి ఇంటికి చేరే ఈ పండుగతో వ్యవసాయ, వ్యవసాయేతర కుటుంబాలకు కూడా అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. ప్రకృతితో మమేకమయ్యే ఈ సంప్రదాయ పండుగను ప్రతి ఒక్కరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేలా, తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా సుందరమైన, కళాత్మకమైన రంగవల్లులు తమ క్యాంప్ ఆఫీసు ముందు తీర్చిదిద్దినారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు ప్రజలకు మరియు మీడియా మిత్రులకు ముందుగా సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులను, సంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రకాశం జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. సాంప్రదాయం క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు.







## జనసేన వార్త పెట్టాలంటేనే భయపడే రోజుల్లో జనసేన కోసమే పత్రిక పెట్టిన ఘనత శతఘ్నిది



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 13)

సేనాని ఆశయ సాధనకు పని చేస్తున్న శతఘ్ని పత్రికా ప్రతినిధుల టీమ్‌కు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గనుకుల, సీనియర్ నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్‌లు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. శతఘ్ని న్యూస్ పత్రిక క్యాలెండర్‌ను సోమవారం ఆయన నెల్లూరు జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రతి జనసేన కార్యకర్తను ప్రోత్సహిస్తూ ప్రతినిత్యం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జనసేన కార్యక్రమాన్ని ప్రచురిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు తమ వంతు ప్రయత్నం చేస్తున్న శతఘ్ని న్యూస్ పత్రిక దినదిన ప్రవర్ధమానమై భావితరాల భవిత కై విస్తరిస్తూ మరింత ప్రాచుర్యంలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## శ్రేయ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు తొలి బహుమతి లక్ష రూపాయలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 13)

సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రేయ రియల్ ఎస్టేట్ అంజలి శ్రీకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంతో పాల్గొని వందలాది ముగ్గులు వేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హాజరయ్యారు. టిటిసి ఇన్స్పెక్టర్ నాగేశ్వరమ్మతో పాటు పలువురు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కాటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి అంటే మన ఆంధ్రప్రదేశ్లో ఎంతో ప్రాముఖ్యమైన పండుగ అటువంటి ప్రాముఖ్యమైన పండగను ఇలా ముగ్గులు పోటీ నిర్వహించి వారికి బహుమతిలిచ్చి పండుగను మొదలుపెట్టడం మరియు అందులో నేను ముఖ్య అతిథిగా రావడం అనేది ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొన్న వారికి మొదటి రోడ్డులో పాల్గొన్నటువంటి వారందరికీ చీర మరియు జాకెట్టు బహుమతులుగా ఇవ్వగా ప్రథమ కన్సోలేషన్ విన్నర్స్‌కు రూ.5,000 నగదు ఇవ్వగా పోటీలలో ప్రథమ స్థాయిలో గెలిచినటువంటి వారికి లక్ష రూపాయలు తృతీయ స్థానంలో గెలిచినటువంటి వారికి రూ.50,000, తృతీయ స్థానంలో ఉన్న వారికి రూ.25,000 చొప్పున బహుమతులు ఇచ్చారు. రెండవ రోడ్డులో పాల్గొన్న వారికి కూడా యధావిధి బహుమతులు, పురస్కారాలు అందజేశారు. పోటీలో గెలిచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేసిన వైపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 13)

యర్రగొండపాలెం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వీధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ముందుగా యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహలతో సంక్రాంతి పండుగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి స్మార్ట్ టీవీని జి శ్రీలక్ష్మి కి ఎరిక్షన్ బాబు బహుకరించారు. రెండవ బహుమతిని కూలర్‌ను, జూపల్లి స్వాతికి సీఐ ప్రభాకర్‌రావు బహుకరించారు. మూడవ బహుమతి మిక్సీని కె లావణ్య కు ఎస్‌ఐ చౌదయ్య బహుకరించారు. అనంతరం 10 మందికి కన్సొలేషన్ బహుమతులను గోళ్ళ వెంకట సుబ్బారావు అందించారు. పాల్గొన్న ప్రతి పోటీదారులకు పార్టిసిపేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, నియోజవర్గ టిడిపి రైతు సంఘం అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, కాకర్ల కోటయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, తోట మహేష్ నాయుడు, మండల టీడీపీ కూటమి నాయకులు, నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.








## నేడు రచ్చమల్లపాడు గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 13)

మంగళవారం ఉదయం 10 గంటలకి వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు గ్రామంలో జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, వెల్దుర్తి మండల ఉపాధ్యక్షులు కల్లకుంట శ్రీను, రచ్చమల్లపాడు గ్రామ అధ్యక్షులు దండే రాజు లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూసా రామాంజనేయులు, మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త పులి హరిప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నక్షత్రపు ప్రసాద్‌రావు, మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి, అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు పాల్గొనునన్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా జనసేన పార్టీ అభిమానులకు, శ్రేయోభిలాషులకు, జన సైనికులకు, వీర మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరూ ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని తమ సారథ్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని వారిని స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుతున్నట్లు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com